క్లుప్తంగా

రూ.3 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం



సీసీరోడ్డు పనులు

మాడుగుల: గొటివాడ అగ్రహారం కుమ్మరి వీధిలో ఎంపీటీసీ నిధులు రూ.3 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాధవి నాయుడు, మాజీ సర్పంచ్ నందారపు అప్పల సత్యనారాయణ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాజాను పరామర్శించిన ఎమ్మెల్యే



దాడిశెట్టి రాజాను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాకు ఇటీవల మాతృ వియోగం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోమవారం తునిలో మంత్రి నివాసానికి వెళ్లి పరామర్శించి, సానుభూతి తెలియజేశారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో జయరాం

నర్సీపట్నం: స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో హెచ్.వి.జయరాం అధికారులను ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. మొత్తం 24 అర్జీలు వచ్చాయి. వీటిలో భూ సమస్యలు, పింఛన్లు, రేషన్‌కార్డులకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చాయి. స్పందన ఫిర్యాదుల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పదే పదే ఒకే సమస్యపై తిప్పవద్దన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దర్జీ కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న టైలర్ సంఘ ప్రతినిధులు

మాకవరపాలెం: తోటి టైలర్ కుటుంబానికి మండల దర్జీలు ఆర్థిక సాయం అందించారు. మాకవరపాలేనికి చెందిన సర్వలింగం ఇటీవల మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులకు సంఘ ప్రతినిధులు ఈశ్వరరావు, జగన్, అప్పలరాజు రూ.5,500 సోమవారం అందజేశారు. వివిధ గ్రామాల దర్జీలు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల ఎన్నిక ఏకగ్రీవం



లోవకుమార్‌కు నియామక పత్రం అందిస్తున్న రిటర్నింగ్ అధికారి సీతామహలక్ష్మి



ఎన్నిక నియామకపత్రం అందుకుంటున్న కిశోర్‌కుమార్



ఆదిరెడ్డి సన్యాసమ్మకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఈఆర్వో ప్రసాద్

మాడుగుల, నర్సీపట్నం నియోజకవర్గాల్లో వార్డు మెంబర్ల ఉప ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. దేవరాపల్లిలో ఇద్దరు, కె.కోటపాడు, గొలుగొండ మండలాల్లో ఒకరు చొప్పున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గొలుగొండ: సిహెచ్. నాగాపురంలో ఏడో వార్డు మెంబర్‌గా జుర్రా లోవకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఈ వార్డు మెంబర్ రాజీనామా చేయడంతో ఇక్కడ ఎన్నిక నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టారు. వైఎస్సార్ సీపీ మద్దతుదారుడు లోవకుమార్ మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీతామహలక్ష్మి సోమవారం నియామకపత్రం అందించారు. లోవకుమార్ మాట్లాడుతూ సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు, నాగాపురం వైఎస్సార్ సీపీ పెద్దల వల్లే ఏకగ్రీవమైందన్నారు. సాయంత్రం భారీ ఊరేగింపుతో గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు.

ఆర్లి పంచాయతీలో..

కె.కోటపాడు: ఆర్లి గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యునిగా బండారు కిశోర్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో వార్డు సభ్యుడు మరణించడంతో ఇటీవల వార్డు సభ్యుని ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. వార్డు సభ్యునిగా వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు కిశోర్‌కుమార్ ఒక్కరే నామినేషన్‌ను దాఖలు చేశారు. స్క్రూటినీ పరిశీలన తర్వాత కిశోర్ కుమార్ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మీనాకుమారి సోమవారం ప్రకటించారు. ఎన్నిక నియామకపత్రాన్ని సర్పంచ్ బొళెం సందీప్, పంచాయతీ కార్యదర్శి టి.ప్రశాంత్‌కుమార్ సమక్షంలో అందించారు. గ్రామానికి చెందిన పలువురు అభినందించారు.

ఎస్.జి.నగరం, నాగయ్యపేటలోనూ..

దేవరాపల్లి: మండలంలో రెండు వార్డు మెంబర్ల ఉప ఎన్నిక ఏకగ్రీవమైంది. ఎస్.జి. నగరంలో 3వ వార్డుకు ఆదిరెడ్డి సన్యాసమ్మ మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.వి.వి.ఎస్.ప్రసాద్ సోమవారం ప్రకటించారు. నియామక పత్రాన్ని ఎంపీడీవో పరిపాలన అధికారితో కలిసి అందజేశారు. నాగయ్యపేట 7వ వార్డుకు ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా, ఆదిరెడ్డి లక్ష్మి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దాంతో సింగంపల్లి సత్యవతి ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు.

పంద్రాగస్టు సందడి

పాఠశాలల్లో వేడుకలకు ఏర్పాట్లు



77 అంకెల ఆకారంలో ఏర్పడ్డ విద్యార్థులు



శరభవరం పాఠశాలలో చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విదార్థులు



జేడీపేట పాఠశాలలో సర్వం సిద్ధం చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మాకవరపాలెం: తూటిపాలలో ముందస్తు స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలు చేతపట్టుకుని, 77 అంకెల ఆకారంలో ఏర్పడ్డారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడంలో భాగంగా ముందస్తుగా వేడుకలు ఏర్పాటు చేసినట్టు హెచ్‌ఎం రాము తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోలుగుంట: మండలంలోని ప్రతి పాఠశాలలోను విద్యార్థులకు ఖోఖో, రింగుటెన్నిస్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలను నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శరభవరం ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎ.వి.ఎస్. ప్రసాద్ సోమవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించగా, ఐదో తరగతి విదార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభ చూపారు. విజేతలకు మంగళవారం జెండావిష్కరణ అనంతరం బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

మాడుగుల: పట్టణంలోని ఎంపీడీవో, తహసీల్దారు, మండల విద్యా శాఖ, ఐసీడీఎస్, పోలీసు స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలతోపాటు విద్యా సంస్థల్లో మంగళవారం నిర్వహించనున్న పంద్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా రంగు, రంగుల కాగితాలతో పాఠశాల ఆవరణమంతా నింపేశారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయడానికి వేదికలు సిద్ధం చేశారు.

సభ విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



విలేకరులతో మాట్లాడుతున్న ధర్మశ్రీ

చోడవరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలిచిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ చోడవరంలో ఆదివారం జగనన్న ప్రజా వేదిక బహిరంగ సభకు అశేషంగా తరలివచ్చిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభ విజయవంతం కావడానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, వెలుగు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండటం వల్లే ఈ సభకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారన్నారు. మెయిన్‌రోడ్డు విస్తర్ణ పనులు వేగవంతం చేయడంతోపాటు గోవాడ చక్కెర కర్మాగార రైతుల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పంటమార్పిడిని అలవర్చుకోవాలి

మాకవరపాలెం: పంటమార్పిడి విధానాన్ని రైతులు అలవర్చుకోవాలని ఏవో చిరంజీవి సూచించారు. నారాయణరాజుపేటలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటమార్పిడి వల్ల కలిగే లాభాలు, ఖరీఫ్ సీజన్‌లో వరిసాగుపై అవగాహన కల్పించారు. ఏఈవో శేషునాయుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుదర్శన్, కవిత ఉన్నారు.

దళితుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నర్సీపట్నం: దళితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని దళిత కులాల సంక్షేమ సంఘం(డీకేఎస్ఎస్) ఆధ్వర్యంలో దళితులు సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పతివాడ రాంబాబు, డివిజన్ అధ్యక్షుడు చిట్ల చలపతిరావు మాట్లాడుతూ రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించకుండా దళితవాడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. వినతిపత్రాన్ని ఆర్డీవో జయరాంకు అందజేశారు. దళిత సంఘాల నాయకులు ఎం.అప్పలరాజు, జి.సహదేవుడు, మల్లేటి రాజు, యాదగిరి దాసు, ఎనుకూరి పాపారావు పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనుల్లో జాప్యంపై ఫిర్యాదు

పంచాయతీ తీర్మానానికి టీడీపీ నేత మోకాలడ్డు



ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న మాజీ సర్పంచ్ లోవ, వైఎస్సార్‌సీపీ నాయకులు

నాతవరం: జల్‌జీవన్ మిషన్ పనుల్లో జాప్యంపై ఎంపీడీవో హనుమంతరావుకు జిల్లేడుపూడి మాజీ సర్పంచ్ లాలం లోవ సోమవారం ఫిర్యాదు చేశారు. జిల్లేడుపూడి పంచాయతీకి ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ నుంచి రూ.22 లక్షలు మంజూరు చేసింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు టెండర్లు ఖరారు చేసి నెలలు గడుస్తున్నా నేటికీ పనులు ప్రారంభించలేదు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రాజేష్‌ను అడగ్గా పంచాయతీ తీర్మానం ఇవ్వలేదంటూ సమాధానమిచ్చారు. అక్కడ సర్పంచ్ టీడీపీ మద్దతుదారు కావడంతో మోకాలడ్డుతున్నాడు. ప్రభుత్వ నిధులతో గ్రామంలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించడంతోపాటు ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా చేస్తే ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌కు మంచి పేరు వస్తుందన్న అక్కసుతో తీర్మానం పేరుతో పనులకు ఆటంకం కలిగిస్తున్నారని మాజీ సర్పంచ్ లోవ ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ వైఖరితో తాగునీటి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన లక్షలాది రూపాయల నిధులు నిరుపయోగంగా మారాయని వాపోయారు. ఈ విషయంపై ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సమస్య ఇటీవల మండల సర్వసభ్య సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఈవోపీఆర్డీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు.

ఎంఈవో-1గా జాను ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



ఎంఈవో -1 జాను ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

రోలుగుంట: ఎంఈవో-1గా జాను ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు సూర్యనారాయణ, బి.చంద్రశేఖర్, స్టేట్ కౌన్సిలర్ జి.సతీష్, కిరణ్, నాని మాస్టారు, ఏకా నర్సింహమూర్తి కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. తరచూ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు మేలైన బోధన అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ప్రతి నెలా ఉపాధ్యాయులతో సమీక్షించి వారి సమస్యలు తెలుసుకుని మెరుగైన ఫలితాల కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ గణేష్

నర్సీపట్నం: ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేత విద్యార్థులకు సీఐ గణేష్ సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారంతోపాటు వ్యాసరచన పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు క్రాంతి సంఘం జెండాను ఎగరవేశారు. జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్, రైతు సంఘం నాయకులు రామునాయుడు, గురుబాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాధాకృష్ణ, అరుణ్, రవి, అప్పన్నదొర, శిరీష, అప్పారావు, మనిధార్ పాల్గొన్నారు.







గిరిజనుల సమస్యలపై దృష్టి సారించాలి

ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి



గిరిజనుల సమస్యలపై తహసీల్దార్‌తో చర్చిస్తున్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి

నాతవరం: పోడు సాగు చేస్తున్న గిరిజనులందరికీ అటవీ హక్కు పత్రాలు ఇవ్వాలని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి కోరారు. ఈ విషయమై సోమవారం ఆయన తహసీల్దార్ శ్రీనివాస్ నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సరుగుడు, సుందరకోట పంచాయతీల్లో 550 మంది గిరిజనులకు అటవీ హక్కు పత్రాలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం వీరికి రైతు భరోసా సాయం వస్తుందన్నారు. మిగిలిన వారికి అటవీ హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ రెండు పంచాయతీలు 1/70 యాక్టు పరిధిలో ఉన్నందున పాసు పుస్తకాలు మార్పు చేయడం లేదన్నారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మాకవరపాలెం: పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష కోరారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఉపాధి పథకంలో సమకూర్చిన కొబ్బరి మొక్కలను నాటారు. విద్యార్థులు వీటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. కార్యదర్శి సుదర్శన్‌రావు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.





అజొల్లా ఉండగా.. యూరియా దండగ

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు



కొంతలం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న మాస్టర్ ట్రైనర్ దేవి

రోలుగుంట: అజొల్లా ఉండగా.. యూరియా దండగ అని ప్రకృతి వ్యవసాయ శాఖ మాస్టర్ ట్రైనర్ బత్తి దేవి అన్నారు. కొంతలం గ్రామంలో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ దేవి అజొల్లా వినియోగం, యూరియాకు అజొల్లాకు మధ్య వ్యత్యాసం గురించి వివరించారు. అజొల్లా వినియోగంతో ఒనగూరే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా బదులుగా దీన్ని వినియోగిస్తే కలుపు నియంత్రణ వేగవంతమవుతుందన్నారు. పంటలో పిలకల వృద్ధి మెరుగ్గా ఉంటుందన్నారు. అనంతరం గ్రామానికి చెందిన రైతులు అడ్డూరి శ్రీను, కోరుకొండ కృష్ణ, నిట్టా పద్మ, గూడెపు సుజాత, కోరుకొండ వెంకటరాజు తదితర రైతులతో వారి వరి పొలాల్లో అజొల్లా వేయించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది సాంబమూర్తి, రాంబాబు, ప్రసాద్, సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ఏర్పాటు



శంకుస్థాపన చేస్తున్న గ్రామ కన్వీనర్ దేముడునాయుడు, తదితరులు

కె.కోటపాడు: జెడ్పీటీసీ నిధుల నుంచి రూ.లక్షతో వి.సంతపాలెంలో ఎస్సీ కాలనీలో బోరు నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ లెక్కల దేముడునాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ ఈర్లె అనురాధకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కోఆప్షన్ సభ్యుడు మోజేష్, ఉప సర్పంచ్ సింగంపల్లి రమణ, లెక్కల సింహాద్రప్పుడు, శంకర్, త్రినాథ్ పాల్గొన్నారు.





వెల్లివిరిసిన జాతీయ భావం



దేవరాపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వెయ్యి అడుగుల జాతీయ పతాకంతో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. భారతమాత, మహాత్మ గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, డా. బి.ఆర్.అంబేడ్కర్, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలె తదితర స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

–దేవరాపల్లి

ఘనంగా హర్ ఘర్ తిరంగా



చీడిగుమ్మలలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, తదితరులు

రోలుగుంట: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి సోమవారం నా మట్టి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ర్యాలీ నిర్వహించి మనవహారంగా ఏర్పడ్డారు.

మాకవరపాలెం: నా భూమి-నా దేశంలో భాగంగా జి.కోడూరులో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. వైస్ ఎంపీపీ రాజారావు, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: ఎ.కోడూరులో నా భూమి- నా దేశం కార్యక్రమాన్ని సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, ఎంపీటీసీ లెక్కల గౌతమిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగరాజు చెరువు సమీపంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

నర్సీపట్నం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రిన్సిపాల్ డాక్టరు ఎస్.రాజు వందమొక్కలు నాటారు.

గొలుగొండ: చీడిగుమ్మలలో జెడ్పీటీసీ సభ్యుడు సుర్ల గిరిబాబు, కంతారంలో సర్పంచ్ బిడిజాన రాజేశ్వరి ఆధ్వర్యంలో నా భూమి-నాదేశం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి: ఎం. అలమండలో ఎంపీటీసీ పోతల వెంకటరావుతో కలిసి గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, సర్పంచ్ దాడి జగన్ శిలాఫలకం ఆవిష్కరించారు. మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ సెక్రటరీ శివప్రసాద్ పాల్గొన్నారు.

